# <u>పత్రికా ప్రకటన</u>

**సమర్థవంతమైన సేవలు అందించాలి: సీపీ రాచకొండ**

**ట్రైనీ కానిస్టేబుళ్ళ పాసింగ్ అవుట్ పరేడ్ కి ముఖ్యతిదిగా హాజరైన రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఐపీఎస్.**

**నల్లగొండ జిల్లా పోలీస్ శిక్షణా కేంద్రంలో 265 మంది ట్రైనీ (ఏ. ఆర్) కానిస్టేబుళ్ళ 9 నెలల బేసిక్ ఇండక్షన్ ట్రైనింగ్ విజయవంతంగా పూర్తి**

**పోలీస్ శాఖలో అంకిత భావంతో, క్రమశిక్షణతో విధులు నిర్వర్తిస్తూ, తెలంగాణ రాష్ట్ర పోలీసుశాఖకు మంచి పేరు తీసుకురావాలి.**

నల్లగొండ జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రంలో తొమ్మిది నెలల బేసిక్ ఇండక్షన్ ట్రైనింగ్ సంగారెడ్డి, వికారాబాద్, కామారెడ్డి, నారాయణపేట మరియు నిర్మల్ జిల్లాలకు చెందిన 265 మంది ఏ.ఆర్ ట్రైనీ కానిస్టేబుళ్ళ పాసింగ్ అవుట్ పరేడ్ కి ముఖ్యతిదిగా రాచకొండ కమిషనర్ ఆఫ్ పోలీస్ సుధీర్ బాబు ఐపీఎస్, సూర్యాపేట జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ నల్లగొండ జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ గారు హాజరైనారు.

ఈ కార్యక్రమంలో తొమ్మిది నెలల శిక్షణ విజయవంతంగా పూర్తి చేసుకున్న ట్రైని కానిస్టేబుళ్ల పాసింగ్ అవుట్ పరేడ్ వీక్షించి రాచకొండ సి పి గారు మాట్లాడుతూ 9 నెలలు ఎంతో క్రమశిక్షణతో శిక్షణ పూర్తి చేసుకున్న ట్రైని కానిస్టేబుల్ కు అభినందనలు తెలియజేస్తూ పోలీస్ శాఖలో అంకిత భావంతో, క్రమశిక్షణతో విధులు నిర్వర్తిస్తూ, తెలంగాణ రాష్ట్ర పోలీసుశాఖకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఇక్కడ మంచి ఆక్సిజన్ పొందుతూ శిక్షణ పూర్తి చేసుకున్నారు. ఇకనుంచి నూతన ఉత్సాహంతో ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందిస్తూ ప్రాణవాయువు లాగా పనిచేయాలని అన్నారు. పోలీసు శాఖలో ఉద్యోగం అంటేనే ఎన్నో సవాళ్ళతో కూడుకున్న ఉద్యోగం అని, శారీకంగా, మానసికంగా దృఢంగా ఉన్నపుడే ఎలాంటి సవాల్లనైనా ఎదుర్కొనగలం అన్నారు. ఈ ట్రైనింగ్ అనంతరం కూడా రోజు వ్యాయామం చేసి ఫిట్ గా ఉండాలన్నారు. పోలీసుశాఖ అంటేనే క్రమశిక్షణకు మారుపేరు అని, అధికారుల సలహాలు సూచనలు పాటిస్తూ తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహిస్తూ అధికారుల మన్ననలు పొందాలని ట్రైనీ కానిస్టేబుల్స్ కు సూచించారు. ఎంతో కష్టబడి చదివించిన తల్లితండ్రుల కలల్ని సాకారం చేయాలని అన్నారు. మీరు ఈ తొమ్మిది నెలల ట్రైనింగ్ మీ యొక్క 36 సంవత్సరాల సర్వీస్ పూర్తి అయ్యేవరకు ఇక్కడ శిక్షార్థులు నేర్పిన శిక్షణ తోడ్పడుతుందని అన్నారు.

అనంతరం శిక్షణా కాలంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన బెస్ట్ అల్ రౌండర్ జె.అనిల్, బెస్ట్ ఇండోర్ ఆర్.మహేష్, బెస్ట్ ఔట్ డోర్ ముజిబుద్దిన్, బెస్ట్ ఫైరర్ టీ. ప్రశాంత్, పరేడ్ కమాండర్ నరేష్ గార్లకు అవార్డులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ డీటీసీ రమేష్, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ రాములు నాయక్, డిటిసి డియస్పి విఠల్ రెడ్డి, నల్గొండ డీఎస్పీ శివ రాం రెడ్డి, ఏ.ఆర్ డీఎస్పీ శ్రీనివాస్, సిఐలు డానియల్ రాజశేఖర్ రెడ్డి, రాజు ఆర్.ఐలు హరిబాబు, శ్రీను,సంతోష్ , యస్.ఐలు బాబు,ప్రవీణ్, శ్రీనివాస్, భరత్ ఆర్.యస్.ఐ అఖిల్ చంద్ర, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు జయరాజు, సోమయ్య మరియు ఇండోర్,అవుట్ డోర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.









IPS
G SUDHEER BABU
POLICE